**నగరనిజం**
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 260 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 9 సోమవారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


# పరిశుద్ధ కార్మికులను సన్మానించిన కాంగ్రెస్ లీడర్ బాల్ రెడ్డి



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8,(నగర నిజం):తెలంగాణ కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ పరిధి ఓల్డ్ చింతల్ లో కాంగ్రెస్ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పరిశుద్ధ కార్మికులకు శాల్వాతో సన్మానించరు ఈ కార్యక్రమంలో. చింతల్ డివిజన్ అధ్యక్షులు పండరి , జేమ్స్ , బాల్ రెడ్డి , రఘు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, బస్వంత్ రెడ్డి, పూర్ణచంద్ర రావు, మూర్తి, లక్ష్మి , కమల, శిరీష, పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి తప్పిదాలతో కొంతమంది కబ్జాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు

**పసుమాముల సర్వేనంబర్ 94,100 ప్లాట్ల ఓనర్ల ఆందోళన**

**ల్యాండ్ కన్వెన్షన్ భూమి ధరణిలో రావడంపై ఆగ్రహం**

**వెంటనే ధరణిలో నుండి తొలగించి న్యాయం చేయాలిని డిమాండ్**



అబ్దుల్లాపూర్ మెట్/ఇబ్రహీంపట్నం ,8, డిసెంబర్ ,(నగరనిజం): న్యాయబద్ధంగా కోనుగోలు చేసిన తమకు న్యాయం చేయాలని పసుమాముల సర్వేనంబర్ 94,100లోని లేఅవుట్ ప్లాట్ల ఓనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పసుమాములలో సర్వేనంబర్ 94,100లోని లేఅవుట్ ప్లాట్ల ఓనర్లు తమకు జరిగిన అన్యాయం పై ఆందోళన చేసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పసుమాముల రెవిన్యూ సర్వేనంబర్ 94,100 లోని 10 ఎకరాల 14 గుంటల భూమి 2019లో ల్యాండ్ కన్వెన్షన్ ప్రకారం శ్రీనివాస్ డెవలపర్స్ రియల్ ఎస్టేట్ సంస్థ ద్వార చేసిన లౌఅవుట్లో దాదాపు 250 మంది ఫ్లాట్లు కోనుగోలు చేశామని తెలిపారు. కాగ ఇటివల కాలంలో భూ యజమానుల పేరుతో వచ్చి కొంత మంది వ్యక్తులు తమ ప్లాట్ల హద్దు రాళ్లను తొలగించారని వాపోయ్యారు. ఇదే విషయం పై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ల్యాండ్ కన్వెన్షన్ జరిగిన తర్వాత ధరణీలో భూ యజమానుల పేర్లు చేర్చి అబ్దుల్లాపూర్మెట్ రెవిన్యూ అధికార్లు భూ రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలిసి వెంటనే తహసీల్దార్, జిల్లా కలెక్టర్కు, సబ్ రిజిస్టారు ఫిర్యాదు చేశామని తెలిపారు. ల్యాండ్ కన్వెన్షన్ జరిగిన తర్వాత నిబంధనల ప్రకారం అసలు ధరణిలో రావడం జరగదన్నారు. అధికార్ల తీరు పై తమకు జరిగిన అన్యాయం పై న్యాయం కోసం కోర్టును ఆశ్రయించామని తెలిపారు. ప్లాట్లు చేసిన సర్వే నంబర్ 94,100లోని భూమిని వెంటనే ధరణి నుండి తొలగించి తమకు న్యాయం చేయాలని కోరారు. తమకు న్యాయం జరిగే వరకు న్యాయ పోరాటం సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ రెడ్డి ,బాధితలు,యాదగిరిరెడ్డి, రమాదేవి, స్రవంతి, శ్రీనివాస్, విజయ్ కుమార్, వృథ్వి రాజ్, సిహెచ్ కమల్, వెంకటేశ్వర్లు తదితరలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

**సీఎం క్రీడలు ప్రారంభం**
**మరికల్ ఎస్ఐ ఎం రాములు**









నారాయణపేట,డిసెంబర్ 8, ( నగర నిజం ): గ్రామీణ స్థాయి లో గల క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని మరికల్ మండల ఎస్సై ఎం.రాములు అన్నారు. నారం పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడలను ఎస్సై రాములు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశించి ప్రతి పాఠశాలలో క్రీడలు నిర్వహిస్తున్నారన్నారు. క్రీడలలో గ్రామీణ స్థాయి విద్యార్థులు ప్రతిభ కనబరిచి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రీడల్లో పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ క్రీడల్లో కోకో,కబడ్డీ, వాలీబాల్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, మరికల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెలగుంది వీరన్న, మరికల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కాటికొండ ఆంజనేయులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నాగరత్నం, మరికల్ మాజీ సర్పంచ్ కె,గోవర్ధన్, మరికల్ మాజీ ఉపసర్పంచ్ శివకుమార్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, గజ్జలమ్మ గడ్డ మడ్డి రాజు, రామకృష్ణారెడ్డి, రామకృష్ణ గోపాల్, వి నాగరాజు, మంగలీ రఘు, టైసన్ రాఘవేంద్ర, నాయకులు చెన్నయ్య, పి రాఘవేంద్ర, శేఖర్, మల్లేష్, అన్వర్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్‌లో సీఎం కప్ విజేతలకు బహుమతులు అందజేత

**గ్రామస్థాయిలో ప్రతిభగల క్రీడాకారులను వెలికి తీయాలని ఉద్దేశంతో సీఎం కప్పు నిర్వహణ**





దేవరకద్ర, డిసెంబర్ 08,(నగరనిజం ప్రతినిధి)సీఎం కప్ 2024 లో భాగంగా గ్రామ,మండల,జిల్లా స్థాయిలలో అథ్లెటిక్స్,ఫుట్బాల్,వాలీబాల్, కబడ్డీ,కోకో గల పోటీలను 15 నుండి 36 సంవత్సరము గల యువతీ,యువకులకు నిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది.క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు యువజన కాంగ్రెస్ నాయకుడు చందు చేతుల మీదిగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రతిభగల విద్యార్థులను వెలికి తీయాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం సీఎం కప్ ను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నారు.ఈ అవకాశాన్ని యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అదేవిధంగా క్రీడలలో రాణించి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు.

# భగీరథ పైప్‌లైన్ లీకేజిలు

**పట్టించుకోని అధికారులు**



నారాయణపేట డిసెంబర్ 8, (నగరనిజం):జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో లీకేజీలు ఏర్పడిన పట్టించుకోవడంలేదని కిష్టాపూర్ గ్రామ ప్రజలు వాపోతున్నారు. కిష్టాపూర్ గ్రామంలోని గత నెల రోజులుగా లీకేజీలు జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి కిష్టాపూర్ గ్రామంలోని బ్రిడ్జి వద్ద మిషన్ భగీరథ లీకేజీలను సరి చేయాలన్నారు.

# ఆత్మ రక్షణకు.. తైక్వాండో క్రీడ

**వికారాబాద్ జిల్లా తైక్వాండో**
**ప్రధాన కార్యదర్శి మాస్టర్ మనోహర్, నారాయణ పెట్ జిల్లా కోస్గి కోచ్ వెంకటయ్య**





నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 8:ఆత్మరక్షణకు తైక్వాండో క్రీడ దోహ దపడుతుందని వికారాబాద్ జిల్లా తైక్వాండోప్రధాన కార్యదర్శి మాస్టర్ మనోహర్, నారాయణ పెట్ జిల్లా కోస్గి కోచ్ వెంకటయ్య అన్నారు.జిల్లాలోని తాండూర్ పట్టణంలోని శివమ్ స్కూల్ లో తైక్వాండో క్రీడాకారులకు ఎల్లో, గ్రీన్, బ్లాక్ తదితర బెల్ట్ లు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించడం సంతోషకరమని. అదేవిదంగా రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గెలుపొంది తాండూర్కి, వారి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకంక్షించారు. ప్రతినిత్యం తైక్వాండోని చేయడం వల్లన చురుకుగా, ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ముఖ్యంగా బాలికలకి, మహిళలకు ఈ క్రీడా తనను తాను రక్షించుకునేందుకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో తైక్వాండో క్రీడా కారులు కోచ్ లు ప్రశాంత్, సోహల్, కార్తీక్, ఇబ్రహీం, వారి తల్లితండ్రులు, సీనియర్ జర్నలిస్ట్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఎంపీ డీకే అరుణమ్మ

## నవోదయ విద్యాలయం మహబూబ్నగర్‌కి మణిహారం



నారాయణపేట, డిసెంబర్ 8, (నగరనిజం): మక్తల్ నియోజకవర్గం, ఉట్కూర్ మండలకేంద్రంలో మండల అధ్యక్షుడు శ్రీ రమేష్ అధ్యక్షతన జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆదివారం పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాటకు కట్టుబడి మహబూబ్నగర్ కి నవోదయ విద్యాలయంని మంజూరు చేయించిన మకుటంలేని మహారాణి,మహబూబ్నగర్ ముద్దుబిడ్డ, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ గారికి అభినందనలు తెలియజేసిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి గారు, అదేవిదంగా భారత ప్రధాని శ్రీ నరేంద్రమోడీ గారి సారథ్యంలో భారతావని తిరుగులేని శ్యక్తి గా ఎదుగుతుందని కొనియాడారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా, ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గారడీ గ్యారంటీలు, అలవిగాని హామీలు అమలు చేయకుండా, రైతుల వెన్నువిరిచిన ప్రస్తుత పాలకులకు గుణపాఠం చెప్పేరోజు ఎంతో దూరం లేదని,తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చి, వాళ్ళ కుటుంబ సబ్యులని మరియు కాంగ్రెస్ పార్టీ సింబల్ గుర్తుకు తెచ్చేవిదంగా విగ్రహాన్ని తాయారు చేయడం విడ్డురమని, ప్రస్తుతమున్న విగ్రహానికి ఎం తక్కువయిందని ప్రశ్నించారు.తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతినే విదంగా ప్రవర్తిస్తున్న శ్రీ రేవంత్ రెడ్డి గారి సర్కారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో చావు దెబ్బతింటుందని హెచ్చరించిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి గారు.నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ భాస్కర్ గారు మాట్లాడుతూ డీకే అరుణమ్మ కృషి ఫలితంగానే నవోదయ విద్యాలయం మంజూరు అయిందని కొనియాడుతూ,రాబోయే రోజులల్లో మరిన్ని విద్యాసంస్థలు, చిన్నతరహా పరిశ్రమలు మన జిల్లాకు తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీ కాటం నర్సన్ గౌడ్ ,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శ్రీ భరత్ , బీజేపీ కార్యకర్తలు అజిత్ రెడ్డి , విజయరాం , యాదవరెడ్డి , నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆనంద్ సాయి చారిటబుల్ ట్రస్ట్ రజిట్ పుట్టిన రోజు వేడుకులు

## బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో నిత్యవసరసరుకులు నూతన వస్త్రాలు పంపిణీ






జవహర్ నగర్ నగర నిజం న్యూస్ డిసెంబర్ 08జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28 వ డివిజన్ మదర్ థెరిసా కాలనీలో ఆనంద సాయి చారి టబుల్ ట్రస్ట్ రజట్ బర్డే సందర్భంగా వారి సహకారంతో కాలనీ అధ్యక్షులు బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో లెప్రసీ పేషేంట్లకి. వృద్దులకీ 100 మందికి నిత్యావసర సరుకులు అందసేసి అన్న దాన కార్యక్రమం నిర్వహించారు ట్రస్ట్ ఛైర్మెన్ శ్రీమతి దుర్గమ్మ. సాయి మూర్తి. శ్రీమతి హేమగారు దాతలు శ్రీ రవీంద్ర గుప్తా బాల సాయి కృష్ణ షేక్ రంజాన్ బల్ల వరలక్ష్మి.వనజ. శ్యాం. సురేష్ మంజుల సహకరించారు వారు మాట్లాడు తూ సేవ చేయడం లో మనశాంతి ఆనందం ఉందన్నారు ఈకార్యక్రమంలో బూడిద వెంకటేష్ సోషల్ వర్కర్ %వీ%. మంజుల రవి. శారద రాకేష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి చొరవతో పాఠశాలలో తీరిన మంచినీటి సమస్య



నారాయణపేట, డిసెంబర్ 8,( నగరనిజం): నీటి సమస్యతో విద్యార్థులు సతమతమవుతున్నారు. గతంలో ఆ పాఠశాలకు సంబంధించిన పవర్ బోరు రోడ్డు విస్తరణలో భాగంగా పనికి రాకుండా పోయింది. దీంతో నిత్యం మిషన్ భగీరథ నీటితోనే అన్ని అవసరాలు తీర్చుకోలేక అవస్థలు పడుతున్నారు. విద్యార్థినుల ఇబ్బందిని తెలుసుకున్న నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో వెంటనే స్పందించి కొత్తగా బోరు వేయించడంతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంతకీ ఎవరా ఎమ్మెల్యే, ఇంతకీ ఎవరా విద్యార్థినులనుకుంటున్నారా?" నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల కస్తూర్బా గాంధీ పాఠశాలలో గత కొన్నాళ్లుగా నీటి సమస్య తో విద్యార్థినులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వచ్చిన మిషన్ భగీరథ నీళ్ళతోనే అన్ని అవసరాలు తీర్చుకుంటూ చదువులు సాగిస్తున్నారు. తమ సమస్యను ఎవరు తిరుస్తారో అని ఎదురు చూస్తున్న వాళ్లకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ఒక మహిళా ప్రజాప్రతినిధిగా విద్యార్థినుల నీటి బాధలను అర్థం చేసుకుని స్వయంగా తన నిధులతో పాఠశాలకు పవర్ బోర్ వేయించారు. ఆదివారం ఆ బోరుకు మోటారు బిగించి ప్రారంభించడంతో విద్యార్థినుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కొన్నేళ్లుగా సమస్య తీరక ఇబ్బంది పడ్డ తమకు పాఠశాలలలో బోరు వేయించి నీటి కష్టం తీర్చిన ఎమ్మెల్యే కు ఆ పాఠశాల విద్యార్థినులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ యువ నాయకులు బండి ఆనంద్ గడ్డం వినోద్, మసి పవన్, జరంగ్ రామ్, మాజీద్ పాల్గొన్నారు.

# హెచ్‌జిఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు గురుకులం విద్యార్థులు



నారాయణపేట,డిసెంబర్ 8, (నగర నిజం):ఈనెల 9నుండి 11వరకు ఆల్ ఫోర్స్ హై స్కూల్, కొత్తపల్లి కరీంనగర్ జిల్లాలో నిజామాబాద్ జరిగే 68 వ.రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య నెట్ బాల్ 14 సంవత్సరాలలోపు బాల బాలికల పోటీలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బాలుర జట్టు తరఫున పాల్గొనుటకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న అశోక్ రాథోడ్, అరవింద్ నాయక్, చరణ్, రాకేష్ , బాలరాజు, త్రిశాంత్, శివ , మరియు బాలకృష్ణ లు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ రాజారాం తెలిపారు. మీరు ఎంపికల పట్ల ధన్వాడ మండల కే జి ఎఫ్ సెక్రెటరీ నరసింహారెడ్డి పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ సాంబయ్య నాయక్ పీడీ డాక్టర్ రామ్మోహన్ పీఈటి ఆంజనేయులు ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ బాలాజీ దేవాలయ కమిటీ అధ్యక్షులుగా నాగిళ్ళ రామచంద్రం ఉపాధ్యక్షులుగా ఊదరి శ్యామ్



చౌటుప్పల్ డిసెంబర్ 8 (నగర నిజం) : చౌటుప్పల్ స్థానిక వలిగొండ రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీని దేవాలయ వ్యవస్థాపక అధ్యక్ష,సభ్యులు, పుర ప్రముఖుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని నియమించారు.నూతన అధ్యక్షులుగా నాగిళ్ల రామచంద్రం,ఉపాధ్యక్షులుగా,ఊదరి శ్యామ్ సుందర్,ప్రధాన కార్యదర్శిగా ఊదరి శంకర్,కానుగు శేఖర్ ముదిరాజ్,ప్రచార కార్యదర్శి తోర్పునూరి మల్లేష్,సాంస్కృతిక కార్యదర్శిగా ఎలుకరాజు నాగరాజు లను నూతన కమిటీ గా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు ను మర్యాద పూర్వకంగా కలిశారు. వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపుతూ దేవాలయ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని అలాగే పట్టణంలోని ప్రముఖులు సహకరించి త్వరలో జరగబోయే కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని నూతన కమిటీకి సూచించారు.

# ఎస్. లింగోటం గ్రామంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



చౌటుప్పల్ డిసెంబర్ 8(నగర నిజం) : చౌటుప్పల్ మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన చేగూరి అంజయ్య అనారోగ్యంతో మృతిచేందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు బీమిడి ప్రదీప్ జీ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకెప్పుడు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు, కార్యవర్గం, దేవాలయ కమిటీ అధ్యక్షులు కార్యవర్గం, మాజీ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మరియు పాలక వర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్దలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీసీ కుంటలో అయ్యప్ప మహా పడిపూజ

## పడిపూజకు ముఖ్య అతిథిగా హాజరైన జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్



డిసెంబర్ 08,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయం ఆవరణలో వేణుగోపాల గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ పడిపూజా కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వేణుగోపాల గురుస్వామి కోన రాజశేఖర్ కు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజమహొత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి,డిసెంబర్08(నగరనిజం):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ పరిధి విహారిక కాలనీలో ఆదివారంశ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహొత్సవం సుంకర చేతన్ స్వామి, జ్ఞాన్ హర్ష స్వామి ఆధ్వర్యంలో కృష్ణారావు గురుస్వామి బృందంపర్యవేక్షణలో ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కార్యదర్శి విజయ్ కుమార్, అశోక్ రెడ్డి, అశోక్, స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## 15న శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వాన పత్రిక



నారాయణపేట,డిసెంబర్ 8, ( నగర నిజం):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ గారిని, కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి గారిని ఈ నెల 15వ తారీఖున జరగబోయే మక్తల్ శ్రీ శ్రీ శ్రీ పడమటి ఆంజనేయస్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి , కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ రెడ్డి , మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి , మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి కుమార్ యాదవ్ , శుభోదయ రాములు , ఆలయ ధర్మకర్త ప్రాణేష్ చారి , నెరడగం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ ముఖ్యనాయకులు.పాల్గొన్నారు.

# కోట్ బాస్పల్లిలో కాంగ్రెస్ వర్గ పోరు





నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ : వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కోట్ బాస్పల్లిలో శనివారం ప్రజా పాలన విజయోత్సవలలో భాగంగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ముందే తోపులాడారు. ఈ తోపూలటతో కాంగ్రెస్ నాయకుల మధ్య వర్గ పోరు బహిర్గతమైంది. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోట్బాస్పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చే సమయంలో కాంగ్రెస్ ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇదిలావుండగా.. ఒకరిపై మరొకరు కాంగ్రెస్ నాయకులు తోపులాడుతుండగా, పోలీసులు అక్కడున్న వారిని చెదరగొట్టారు. దీంతో ప్రజలు ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. చివరికి గ్రామంలో ఈ వర్గపోరు ఎటు వైపు దారి తీస్తుందోనని ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

# వైభవంగా శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ





నారాయణపేట, డిసెంబర్ 8, ( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలంలోని, తీలేరు గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి మహా పడిపూజకార్యక్రమంలో నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి మరియు తీలేరు మాజీ సర్పంచ్ రేవతమ్మ ,అయ్యప్ప స్వాములు,గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**

# ఫీజు బకాయిలు చెల్లించాలని10న జిల్లా కలెక్టరేట్ల ముట్టడికి తరలి రండి

**బిసి విద్యార్థి సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ చంద్రశేఖర్ గౌడ్ పిలుపు**



హైదరాబాద్ డిసెంబర్ 8 (నగరనిజం న్యూస్ )రాష్ట్రము లో 16లక్షల 75వేల మంది విద్యార్థుల స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడికి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి రావాలని బిసి విద్యార్థి సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ చంద్రశేఖర్ గౌడ్ పిలుపు నిచ్చారు పీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు రాకపోవడంతో కళాశాలల ఫీజులు కట్టడానికి, ఉన్నత చదువులు చదువుకోవడానికి విద్యార్థులు తమ రక్తాన్ని, కిడ్నీలను అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని చంద్రశేఖర్ గౌడ్ ఆందోళ న వ్యక్తం చేశారు.కమీషన్ల కోసం కంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారే తప్ప విద్యార్థులు ఆకలి చావులకు బలవుతున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించకుంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమా న్ని మరింత బలోపేతం చేస్తామని వారు హెచ్చరించారు. మూసీ సుందరీకరణ పేరు తో రూ. లక్షన్నర కోట్ల బడ్జెట్ ను ఖర్చుచేస్తోం దని, బావిభారత పౌరులైన విద్యార్థుల భవిష్యత్ ను సుందరీకరణ చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు.

# నగరంలో అన్ని రకాల డీజిల్, పెట్రోల్ వాహనాలను నిషేదించాలి

**డీజిల్ ఆటోలు నిషేదించాలన్న ముఖ్యమంత్రి ఆదేశం హర్షనీయం.**
**తక్షణమే నగరంలో పెట్రోల్, డీజిల్ వాహనాల విక్రయం ఆపాలి.**
**తెలంగాణ వ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లో ఒక ఈవీ పాలసీ తీసుకురావాలి.**
**ముఖ్యమంత్రి రేవంతరెడ్డికి ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ' విజ్ఞప్తి.**



హైదరాబాద్, డిసెంబర్ 08 (నగరనిజం న్యూస్ ) : హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు డీజిల్ ఆటోలను నగరం నుంచి బయటకు పంపేలా చర్యలు తీసుకోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశిస్తూ పర్యావరణ పరిరక్షణ పట్ల అంకితభావం ప్రదర్శించడం అభినందనీయమని 'ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ' పేర్కొంది. ఇటీవల సీఎం రేవంత్ డీజిల్ ఆటోలపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య ఆదివారం కౌన్సిల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మూసినది ప్రక్షాళన, హైడ్రా చట్టం తదితరాలతో సీఎం రేవంత్ పర్యావరణ వాదిగా నిరూపించుకుంటున్నారని, పర్యావరణ పరిరక్షణకు డీజిల్ ఆటోలు మాత్రమే కాకుండా నగరంలో అన్ని రకాల పెట్రోల్, డీజిల్ వాహనాలను నిషేదించాలని ఆయన కోరారు. కళ్ళ ముందు డీల్లీ నగరం దారుణ ఘటనలు చూసైనా ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేవలం డీజిల్ ఆటోలపైనే చర్యలు తీసుకోవాలని ఆదేశించడం..... ప్రతిసారీ పేదవారిపైనే చర్యలా అన్న విమర్శలు సామాన్యుల నుంచి వస్తున్నాయని రంగయ్య పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగరాలు, పట్టణాల్లో డీజిల్, పెట్రోల్ వాహన నిషేదానికి ఒక ప్రత్యేక పాలసీ రూపొందించాలని కోరారు. నిండా మునిగాక చేసేదేముండదన్న నిజాన్ని డీల్లీ నగరం నిరూపిస్తోందని, చేతులు కాలాక ఆకులు పట్టుకునే విధానానికి స్వస్తి పలకాలనీ హెచ్చరించారు. నగరంలో పొట్టకూటికోసం ఆటోలు నడుపుకొనే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఆయా ఆటోలు విద్యుత్ వాహనంగా మార్చుకొనేందుకు పూర్తి సహకారం ఇవ్వాలని, లేదంటే డీజిల్, పెట్రోల్ వాహనం స్థానే ప్రభుత్వమే కొత్త విద్యుత్ వాహనం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 40 కిలోమీటర్లు లేని మూసినది అభివృద్ధి, ఆధునీకరణకు లక్షా 50వేల కోట్ల నిధులు ఖర్చుకు సిద్ధపడ్డ ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ ఆటో వాహనాల విషయంలో సహేతుకమైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేగాక నగరంలో తక్షణమే పెట్రోల్ -డీజిల్ వాహన విక్రయాలను నిలిపివేసి ప్రభుత్వం తన నిబద్ధత చాటుకోవాలని కోరారు.

# జేఎన్టీయూహెచ్ ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్‌గా డాక్టర్ వి. బాలకిష్టా రెడ్డి బాధ్యతలు స్వీకరణ



కూకట్పల్లి,(నగర నిజంప్రతినిధి) :హైదరాబాద్: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్‌గా డాక్టర్ వి. బాలకిష్టా రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ కె. విజయకుమార్ రెడ్డి (రెక్టర్), డాక్టర్ కె. వెంకటేశ్వరరావు (రిజిస్ట్రార్), వివిధ విభాగాల డైరెక్టర్లు, విశ్వవిద్యాలయ అనుబంధ కాలేజీల ప్రిన్సిపాల్స్‌తో సమావేశమయ్యారు.సమావేశంలో డైరెక్టర్లు తమ విభాగాల్లో జరుగుతున్న ప్రస్తుత కార్యక్రమాలు, తదుపరి అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలపై ప్రాథమిక సమాచారం ఇచ్చారు. తమ విభాగాల్లో ఉన్న మెరుగుదలకు అవసరమైన చర్యలను వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అన్ని విభాగాలు సమర్థవంతంగా పనిచేసేలా చూసేందుకు తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.వచ్చే రోజుల్లో అన్ని కార్యక్రమాలను సమీక్షించేందుకు నా పూర్తి సహాయాన్ని అందిస్తాను. విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ఏ మార్పు కావాలన్నా, ఏ ప్రగతికి అవసరమైన సహాయం కావాలన్నా అందిస్తాను. జేఎన్టీయూహెచ్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు మనం కృషి చేయాలి, అని అన్నారు.డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్ వైస్ చాన్సలర్ యొక్క చొరవను అభినందిస్తూ, విశ్వవిద్యాలయం లక్ష్యాల సాధనకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ సమావేశం ఉత్సాహపూరిత వాతావరణంలో ముగిసింది.



# జేఎన్టీయూ ఇంచార్జి ఉపకులపతి ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డికి శుభాకాంక్షలు- ఎర్ర యాకన్న-



కూకట్ పల్లి,(నగర నిజం ప్రతినిధి) :జేఎన్టీయూ ఇన్చార్జి ఉపకుల పతి, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకృష్ణారెడ్డి గారికి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న కూకట్పల్లి ప్రెస్ క్లబ్ (TUWJ143) మాజీ ప్రధాన కార్యదర్శి ఎర్ర యాకన్న తోపాటు సీనియర్ జర్నలిస్టులు రామారావు, నగేష్, అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అస్థవ్యస్తంగా ఉన్న విధ్యావ్యవస్థను సమీక్షించిన బి.ఆర్.ఎస్.వి




కూకట్పల్లి డిసెంబర్ 08 (నగర నిజం ప్రతినిధి) :మాజీ మంత్రి వర్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ విద్య వ్యవస్థని, విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల రక్షణ కొరకు బి.ఆర్.ఎస్.వి మొదలు పెట్టిన గురుకుల బాట కార్యక్రమం లో భాగంగా గడిచిన వారంతర కాలంలో మేము మా పార్టీ ఇచ్చిన ఈ కార్యక్రమంను ముందుకు తీసుకువెళ్లి మన మేడ్చల్ జిల్లా లో ఉన్న గురుకుల పాఠశాలలు సంధర్శించిన సమయంలో మేము చూసినవి మా కళ్ళ ముందు మాకు తారసపడ్డ పిల్లల పాట్లు, పిల్లలకి జరుగుతున్న వారి హక్కుల ఉల్లంఘనలను అతి సున్నితమైన గురుకుల పాఠశాలల అంశంను మీ ముందరకి,అతి ముఖ్యంగా తల్లితండ్రులకు ప్రజలందరికీ నేటి ఈ కీచక దుస్సన ప్రభుత్వం గురుకుల పాఠశాలల పిల్లల పట్ల వ్యవహరిస్తున్న శైలిని ఈ పత్రిక సమావేశం ద్వారా తేటతెల్లం చేయదలిచి , ఈ కార్యక్రమం మాధవరం నగర్ కాలనీ పార్టీ కార్యాలయం లో ప్రెస్ నోట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్. వి నాయకులు వి.అశ్వంత్ కుమార్ మేడ్చల్ ఇంచార్జ్, దండుగుల అఖిల్ క్యాపి, ప్రిసిడెంట్ జిల్లా, స్టేట్ నాయకులు, ముద్దంగుల ఎల్లేష్ మేడ్చల్ మల్కాజిగిరి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను కలిసిన గజ్వేల్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి కొమ్ము నవీన్ కుమార్



ములుగు మండలం, డిసెంబర్ 8,(నగర నిజం): తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను చాలా రోజుల తర్వాత ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన గజ్వేల్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి కొమ్మ నవీన్ కుమార్. ఈ సందర్భంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయింది కానీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అడుగడుగునా ప్రజలను ఇబ్బంది పెడుతున్నది ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్ట్ ప్రజల మైండ్ ను డైవర్ట్ చేస్తూ హైడ్రా అని కొడంగల్ లో ఫార్మా కంపెనీ అని ప్రతి విషయంలోనూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ పోతున్నది ఎవరు భయపడాల్సిన అవసరం లేదు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చేదాక బిఆర్ఎస్ పార్టీ వెనకడుగు వేయదు టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడైనా ప్రజల పక్షంగానే పనిచేస్తూ ముందుకు పోతుంది ప్రజలకైన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకైనా ఎల్లవేళలా అండగా ఉంటుంది అని ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా కనకమామిడి పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మొయినాబాద్,08(నగర నిజం): నేటి సమాజంలో కలిసిమెలిసి ఉండడం ఎంత అవసరమో ఆ నాటి పూర్వ విద్యార్థులు నేడు కలుసుకోవడం అభినందనీయమని అప్పటి ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను అభినందించారు. మండల పరిదిలోని కనకమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 ఎస్ఎస్సీ గ్రూప్ విద్యార్థులు 32 సంవత్సరాల తరువాత ఏకమై ఓ వ్యవసాయ క్షేత్రంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన పూర్వ ఉపాధ్యాయులను పూలు, శాలువాలతో సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఆనందాన్ని పంచుకున్నారు. 32 సంవత్సరాల తరువాత ఒక్కసారిగా కలుసుకోవడం ఒకరినొకరు నెమరువేసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని మొయినాబాద్ మండల పీఏసీఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్రెడ్డి అన్నారు. విద్యార్థులు ఒకటిగా కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అప్పటి పదవ తరగతి విద్యార్థుల్లో 32 మందికి గాను ఐదుమంది స్వర్గస్తులైయ్యారని తెలిపారు. మిగతా 26 మంది పాల్గొనడం జరిగిందని అన్నారు. పాల్గొన్న వారంతా వివిధ ఉద్యోగాలు, వృత్తిరీత్య పనులు, వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో బిజీగా ఉంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందడం అందరికి ఆదర్శనీయమన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు అందరం కృషి చేద్దామని పేర్కొన్నారు. ఆనాటి విద్యార్థులే నేడు తల్లిదండ్రులు, వ్యాపారవేత్తలుగా కొనసాగుతుండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్రెడ్డి, మాణిక్రెడ్డి, బల్వంత్రెడ్డి, దయాకర్గౌడ్, జంగమ్రారావు, ఉమాదేవి, శ్రీలత, కవిత, మాధవి, చంద్రశేఖర్రెడ్డి, శ్రీనివాస్రెడ్డి, సురేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు గజ్వేల్ యాదమ్మ-నరసయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా

**కుమారులు-కోడళ్ళు: శ్రీమతి పూలమ్మ నర్సింలు , పద్మ యాదగిరి, హేమలత సాయిలు ఆధ్వర్యంలో**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్ , 7,(నగర నిజం): ప్రజ్ఞాపూర్ 4వ వార్డుకు చెందిన గజ్వేల్ యాదమ్మ -నరసయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం, పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంలో కుటుంబ సభ్యులు కుమారుడు సాయిలు మాట్లాడుతూసిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద శనివారం కీర్తి శేషులు గజ్వేల్ యాదమ్మ నర్సయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో అల్పాహారంతో పాటు అరటి పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారి కుమారుడు సాయిలు మాట్లాడుతూ మా మాతృమూర్తి గజ్వేల్ యాదమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థం మా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రభుత్వ దావఖాన వద్ద సేవా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మా తల్లిదండ్రులు యొక్క ఆత్మ చేకూర్చి మా కుటుంబ సభ్యులపై దీవెనలు ఉండే విధంగా ఉండాలని కోరారు. ఈ సేవ చేయడం వలన ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలని కొనియాడారు.అంతేకాకుండా సామాజిక సేవే మానవసేవ అని ప్రతి ఒక్కరూ సేవా పరంగా ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# శంషాబాద్ టూ...అమెరికా

**అమెరికా లోని ఈవెంట్ మేనేజ్మెంట్ లో ఉద్యోగం సంపాదించిన ఫోటోగ్రాఫర్ నవీన్**
**డిసెంబర్ 11న అమెరికాకు పయనం కానున్న నవీన్**
**నవీన్ ను ఘనంగా సన్మానించిన ధర్పన్ అసోసియేషన్ నేతలు**






రాజేంద్రనగర్, డిసెంబర్ 8(నగరనిజం ప్రతినిధి):నక్క తోక తొక్కడం అంటే ఇదే కాబోలు. శంషాబాద్ లో ఫోటోగ్రాఫర్ గా వృత్తి ప్రారంభించిన నవీన్ అనే ఓ యువకుడికి అమెరికాలో ఉద్యోగం లభించింది. క్వాలిఫై ఫోటోగ్రాఫర్ కావడంతో అమెరికాలోని ఈవెంట్ మేనేజ్మెంట్ ప్రైవేట్ సంస్థలో ఆయనకు ఉద్యోగం లభించింది. దీంతో డిసెంబర్ 11న అతను అమెరికాకు బయలుదేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాడు. మరోవైపు అమెరికాలో అరుదైన అవకాశం లభించిన తమ అసోసియేషన్ సభ్యుడు నవీన్ ను శంషాబాద్ దర్పన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నేతలు ఆదివారం నాడు ఘనంగా సన్మానించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ గ్రామానికి చెందిన ఎస్ నవీన్ శంషాబాద్ లో 15 ఏళ్ల క్రితం ఫోటోగ్రాఫర్ గా వృత్తిని ప్రారంభించాడు. ఈ మేరకు సుమన్ స్టూడియోలో అసిస్టెంట్ ఫోటోగ్రాఫర్ గా కెరీర్ ను ప్రారంభించిన నవీన్... ఫోటోగ్రఫీలో మంచి అనుభవం గడించాడు. ఈ నేపథ్యంలో మొదట శంషాబాద్ ఫోటోగ్రాఫర్స్ దర్పన్ అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకున్నాడు. ఆ తర్వాత 2015 లో రాష్ట్ర అసోసియేషన్ టీజీపీవీడబ్ల్యూఏ లో సైతం సభ్యత్వం తీసుకున్నాడు. దీంతో టీజీపీవీడబ్ల్యూఏ ద్వారా పొందిన ఐడి కార్డ్ ఫోటోగ్రఫీలో ఎక్స్ పీరియన్స్ (అనుభవ) సర్టిఫికెట్ గా ఉపయోగపడింది. ఈ నేపథ్యంలో అదృష్టం నవీన్ గడప తట్టింది. ఈ మేరకు అమెరికా లోని ఓ ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థలో నవీన్ కు ఉద్యోగం ఆఫర్ లభించింది. దీంతో డిసెంబర్ 11వ తేదీన నవీన్ శంషాబాద్ విమానాశ్రయం నుండి అమెరికాకు బయలుదేరనున్నాడు.

**నవీన్ ను ఘనంగా సన్మానించిన శంషాబాద్ దర్పన్ అసోసియేషన్ నేతలు**

తమ సంస్థ సభ్యుడు నవీన్ కు అమెరికాలోని ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థల్లో ఉద్యోగం లభించడం పట్ల శంషాబాద్ దర్పన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం చీఫ్ ఎన్నికల అధికారి జీకే రూపస్ ఆధ్వర్యంలో శంషాబాద్ దర్పణం అసోసియేషన్ఆ సంస్థ నేతలు ఆదివారం నాడు నవీన్ ను అభినందించారు. ఈ మేరకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం చీఫ్ ఎన్నికల అధికారి జీకే రూఫస్, రాష్ట్ర మీడియా సెల్ చైర్మన్ వేరే పని శేఖర్... శంషాబాద్ పరిధిలోని కొత్వాల్ గూడ గ్రామానికి చెందిన దర్పన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుడు నవీన్ కు అమెరికా లోని ఈవెంట్ మేనేజ్మెంట్ లో ఉద్యోగం దక్కడం అభినందనీయం అన్నారు. ప్రతిభగల ఫోటోగ్రాఫర్లకు విదేశాల్లో సైతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి అనడానికి నవీన్ కు లభించిన అవకాశం చక్కని ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రతిభ గల ఫోటోగ్రాఫర్లను దర్పన్ అసోసియేషన్ ప్రోత్సహిస్తుందని జీకే రూఫస్, పేరేపల్లి శేఖర్ ప్రకటించారు. ఈ సన్మాన కార్యక్రమంలో శంషాబాద్ మండల్ దర్పన్ అసోసియేషన్ అధ్యక్షుడు జీజే సుమన్, మండల ప్రధాన కార్యదర్శి ఎన్ లక్ష్మణ్, మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, రవీందర్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సోనియాగాంధీ మాట శిలాశాసనం

**ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం**
**కోట్‌పల్లి ప్రాజెక్ట్ ద్వారా 10వేల ఎకరాలకు పైగా సాగు నీరందిస్తాం**
**ప్రజాపాలన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే మనో హర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 8:సోనియాగాంధీ మాట శిలాశాసనమని.. కాంగ్రెస్ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లి, ఖానాపూర్, రుక్మాపూర్, రేగొండి, కొండాపూర్, మదనంతాపూర్, మంచన్పల్లి, మారేపల్లి తండా, దుగ్గాపూర్, చైతన్య నగర్, మంబాపూర్, జనగాం, మారేపల్లి తదితర గ్రామాలలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కోట్పల్లి ప్రాజెక్ట్ ద్వారా 10వేల ఎకరాలకు పైగా సాగునీరందిస్తామని, అదేవిదంగా జంటుపల్లి ఆయకట్టు రైతులకు కూడా సాగు నీరందిస్తామని అన్నారు.మరొకవైపు మంబాపూర్ గ్రామంలో పలు గ్రామాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు రూ.34,03,944లు విలువ గల కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దారాసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కోట్ పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, పెద్దేముల్ మండల అధ్యక్షులు గోపాల్, ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, ఓవైసీ, జనగాం నర్సిములు, పెంటప్ప, రాంరెడ్డి,విజయ్ కుమార్,రాంచంద్రారెడ్డి, రేగొండి రాజ్ కుమార్,కొండాపూర్ ఇస్సాక్ , మదనంతాపూర్ రాజు నాయక్, మారేపల్లి తండా శ్రీనివాస్, మంచన్పల్లి గోపాల్ నాయక్, కిషన్, లాల్య, దశరథ్, శివ, సంగ్య, పుణ్య నాయక్, రుక్మాపూర్ చంద్రప్ప, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఫోటోగ్రాఫర్‌కు అమెరికాలో ఉద్యోగం అభినందనీయం -రాచమల్ల సురేందర్-



రాజేంద్రనగర్, డిసెంబర్ 8(నగరనిజప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని కొత్వాల్ గూడ గ్రామానికి చెందిన ధర్పన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుడు నవీన్ అమెరికాలో ఉద్యోగం లభించడం పట్ల ఆ సంస్థ సీనియర్ సభ్యుడు రాచమల్ల సురేందర్ హర్షం వ్యక్తం చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన నవీన్ గడిచిన 20 ఏళ్లుగా శంషాబాద్ లో ఫోటోగ్రాఫర్ గా మంచి అనుభవం గడించాడని సురేందర్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యం లో దర్పన్ అసోసియేషన్ ప్రోత్సాహంతో మంచి ఫోటోగ్రాఫర్ గా రాణించిన నవీన్ కు అమెరికా లోని ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థలో ఉద్యోగం లభించడం పట్ల సురేందర్ ఆనందం వ్యక్తం చేశారు. ఇది శంషాబాద్ దర్పన్ అసోసియేషన్ కు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. అమెరికా ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థలో ఉద్యోగం దక్కించుకున్న నవీన్... భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి చేరాలని రాచమల్ల సురేష్ ఆకాంక్షించారు. ఈనెల 11వ తేదీన ఉద్యోగంలో చేరడానికి అమెరికా వెళుతున్న ఫోటోగ్రాఫర్ నవీన్ కు ఆయన అభినందనలు తెలిపారు.



# ఎన్టీఆర్ విద్యాసంస్థలో ప్రశాంతంగా జీఈఎన్టీ ప్రవేశపరీక్ష



మొయినాబాద్, 08, డిసెంబర్ (నగర నిజం )మండల పరిధిలోని హిమాయత్‌నగర్ లోని ఎన్టీఆర్ విద్యసంస్థల్లో ఆది వారం బాలికా విద్యా స్కాలర్షిప్(జీఈఎస్ఈ) ప్రవేశ పరీక్ష ప్ర శాంతంగా జరిగాయి ఉదయం 10 గంటల నుంచి మధ్యా హ్నం 2 గంటల వరకు జరిగిన పరీక్షలో రెండు తెలుగు రాష్ట్రా ల నుంచి దాదాపు వెయ్యికి పైచిలుకు విద్యార్థినీలు ఈ పరీక్షలో పా ల్గొన్నట్లు ఎన్టీఆర్ విద్యాసంస్థ నిర్వహకులు తెలిపారు పరీక్షలకు సంబందించి ఫలి తాలు రెండు మూడు రోజుల్లో వెల్లడించడం జరుగుతుందని విద్యసంస్థల డీన్ రామారావు ఓ ప్రకటనలో తెలిపారు.

# ఆరిస్టాటిల్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్ డే




మొయినాబాద్ డిసెంబర్ 08 (నగర నిజం )మండల పరిధిలోని చిలుకూరు రెవెన్యూ పరిధిలో గల ఆరిస్టాటిల్ పీజీ కళాశాలలో ఘనంగా శనివారం ఫ్రెషర్ డే కార్యక్రమం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా నూతనంగా కళాశాలలో చేరిన వి ద్యార్థులు తమకు తాము కళాశాలలో తోటి విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సి పాల్ సాయి సత్యనారాయణరెడ్డి, ఆరిస్టాటిల్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ లోకసాని శ్రీనివాస్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితా లను ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు ఎక్కువ సమయాన్ని కళాశాల లోనే కేటాయించాలని కోరారు విద్యార్థుల యొక్క ప్రతిభను పెంపొందించుకోవడానికి మంచి వేదికను అందిస్తామని కళాశాలలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల మధ్య పరిచయం బలపడుతుందని పేర్కొన్నారు. తమ జీవిత లక్ష్యాలను, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేందుకు విద్యార్థులకు అన్ని రకాల మౌళిక వసతులను విద్యకాలంలో కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులతో పాటు విద్యార్థులు అర్చన, సాత్విక, కావ్య, యశ్వంత్, శ్రీకాంత్, వినయ్ మరియు ప్రథమ, ద్వితీయ సంవత్సరపు విద్యార్థులు పాల్గొన్నారు.ద



# ది రెడ్ మాపిల్ స్కూల్, స్పోర్ట్స్ కంపెనీ ప్రీ ఖేల్ సంయుక్త ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డే వేడుకలు






కూకట్పల్లి/నగర నిజం : కూకట్పల్లి పరధి ప్రగతి నగర్ లో ది రెడ్ మాపిల్ స్కూల్, స్పోర్ట్స్ కంపెనీ ప్రీ ఖేల్ సంయుక్త ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డే వేడుకలు శనివారం నాడు ఎంతో ఘనంగా జరగాయి. ఇందులో భాగంగా విద్యార్థులు ఆట పోటీలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ వసుధ మాట్లాడుతూ దాదాపుగా 120 మంది పిల్లలకు పైగా ఈ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఆటలు పిల్లల్లో మానసిక శారీరక దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. యోగ, జుంబా, జమనాస్టిక్స్ మరి ఇతర గేముల్లో పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని పిల్లలను ప్రోత్సహించారని అన్నారు. స్పోర్ట్స్ డే అనంతరం గెలిచిన పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. తదనంతరం స్పోర్ట్స్ కంపెనీ ప్రీ ఖేల్ నిర్వాహకులు మాట్లాడుతూ తాము స్కూల్స్ కి చేస్తామని అన్నారు. అనంతరం ఈ స్కూల్ లో చదువుతున్న పిల్లను ఈ స్కూల్ నిర్వాహకులు సొంత కుటుంబ సభ్యులాగా చూసుకుంటారని, చదువుల్లో ఆటల్లో పిల్లల్ని ఎంతో ప్రోత్సహిస్తారని పిల్లల తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**